
SBR PICTURES
వై. కన్నయ్య సమర్పించు ఎస్. బి. ఆర్. పిక్చర్స్
నా తమ్ముడు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు
నిర్మాత: సూరవరపు భాస్కరరావు
రచన: ఆచార్య ఆత్రేయ
సంగీతం: పెండ్యాల
1971
పూర్ణా రిలీజ్

నటీనటులు

జగ్గయ్య	భారతి
శోభన్‌బాబు	మణిమాల
నాగభూషణం	ఛాయాదేవి
రాజబాబు	ప్రసన్నరాణి
అల్లు రామలింగయ్య	నిర్మల
చంద్రమోహన్	బేబి శ్రీదేవి

నర్తకి : జయకుమారి

★ ★ ★

ప్లేబాక్ గాయకులు

ఘంటసాల, పి. సుశీల, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, ఎల్.ఆర్. ఈశ్వరి, వసంత.

పూర్ణా రిలీజ్

ఎస్. బి. ఆర్. పిక్చర్స్

"నా తమ్ముడు"

కథా సంగ్రహం

కన్న బిడ్డను చూడకుండానే కన్ను మూసింది సూర్యం భార్య. హృదయంలేని డాక్టర్ నిర్లక్ష్యంతో భార్యను పోగొట్టుకున్న సూర్యం ప్రతిజ్ఞ చేశాడు.

హృదయమున్నవాడే డాక్టరవ్వి ఋజువు చేయాలనుకున్నాను తన తమ్ముడు చంద్రం "డాక్టర్ చంద్రం" కావాలనుకున్నాడు.

అంతే—

ఆ నాటినుండి ఎన్నో అగచాట్లుపడి తన తమ్ముణ్ణి చదివించసాగాడు. తాను మెడికల్ కాలేజీలో ప్యూన్‌గా పనిచేస్తూ తమ్ముణ్ణి అదే కాలేజీలో చదివిస్తూంటాడు. చంద్రం ఒక ప్యూన్ తమ్ముడని తెలిస్తే తోటి విద్యార్థులు హేళనచేస్తారని భావించిన సూర్యం వాళ్ళిద్దరి సంబంధం ఎవ్వరికి తెలియనివ్వలేదు.

సూర్యం ఒక్కగానొక్క బిడ్డ శాంతి. ఆ అమ్మాయి అంటే చంద్రానికి ఎడతెగని ప్రేమ. శాంతికూడా ఎప్పుడూ "చిన్నాన్నా చిన్నాన్నా" అంటూ అతనిచుట్టూ తిరిగేది. ఆ యిద్దర్నీ చూసి పొంగిపోయేవాడు సూర్యం!

ఆ ఊళ్లో సిరిమంతుడైన వెంకట్రామయ్యగారి కూతురు సుధ. చంద్రంతో పాటు సుధకూడా మెడిసన్ చదువుతోంది. కల్మషం ఎరుగని మనసామెది. ఆ మనసును చంద్రానికిచ్చింది. ఇద్దరు శ్రద్ధగా చదివి పాసయ్యారు.

తమ్ముడు పాసయ్యాడన్న వార్తవిన్న సూర్యం పొంగిపోయాడు తాను మొక్కిన విఘ్నేశ్వరుడికి బస్తాడు కొబ్బరికాయలు కొట్టాడు.

ఈలోగా ఊరినించి సూర్యంమేనత్త సుందరమ్మ, ఆమె కూతురు కమలా వచ్చారు. తన భార్య చెల్లెలయిన కమలను తమ్ముడు చంద్రానికిచ్చి పెళ్లిచేసి ఒక యింటివాణ్ణి చేద్దామని నిశ్చయించుకున్నాడు సూర్యం.

అక్కడ వెంకట్రామయ్యగారికి హఠాత్తుగా గుండెపోటు వచ్చింది. క్రమక్రమంగా పరిస్థితి విషమించ సాగింది.

చావుబ్రతుకుల మధ్యనున్న వెంకట్రామయ్యగారు చంద్రాన్ని పిలిచి తన కూతురు సుధను అతని చేతిలో పెట్టాడు. "సుధను వివాహమాడతానని మాటివ్వు-నేను హాయిగా కన్నుమూస్తా"నని కంటతడి పెడతాడు వెంకట్రామయ్య. అన్నయ్య తన మాట కాదనడనే ధైర్యంతో వెంకట్రామయ్యకి మాట యిస్తాడు చంద్రం.

ఇక్కడ తమ్ముడు తన మాట వింటాడన్న ధైర్యంతో చంద్రానికి, కమలకి నిశ్చితార్థం ఏర్పాట్లుచేస్తాడు సూర్యం. తమ్ముడ్ని పిలిపించి నిశ్చితార్థానికి సిద్ధంకమ్మన్నాడు. అన్న తన కోసం చేసిన ఏర్పాట్లువిన్న చంద్రం దిగ్భ్రాంతుడౌతాడు. ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవలసొస్తుందని చంద్రం కలలోనైనా తలచలేదు. అన్నయ్య తనతో ముందుగా ఈ విషయం గురించి ఒక మాటైనా చెప్పలేదు. మరి తాను వెంకట్రామయ్య కిచ్చిన వాగ్దానం? ఈ మాటే చెప్పాడు చంద్రం. సూర్యం అహం దెబ్బతిన్నది. తమ్ముడు తనను ఎదురించేపాటి వాడయ్యాడా అనుకున్నాడు. అదే బహిరంగంగా అన్నాడుకూడా. 'నిన్నకాక మొన్న పరిచయమైన వాళ్ళు నీకు ఎక్కువన్నమాట! చిన్నప్పట్నించీ పెంచి పెద్ద చేసిన నేనూ, నా మాట ఏంకావాలని అలాచేశావ్? నా మాట మీద, నా మీద లక్ష్యం లేనప్పుడు యీ యింట్లో కూడా నీకు స్థానం లేదు – వెళ్లిపో.' అని గెంటేశాడు. శాంతి గొల్లుమంది. చంద్రం బావురు మన్నాడు. మిగతావాళ్లంతా స్తంభించి పోయారు ఈ హఠాత్పరిణామానికి.

తన జీవితానికి జీవంపోసిన అన్నగారిని కాదనడమో – యిటు వెంకట్రామయ్యగారికి యిచ్చిన మాట నిలబెట్టుకోవాలో తోచని పరిస్థితిలో పిచ్చివాడిలా తిరుగుతున్నాడు చంద్రం.

ఎంతోకాలంగా సుధకోసం తంటాలు పడుతున్న మధు ఈ అవకాశం జారవిడుచుకోలేదు. చంద్రాన్ని ఒక నర్తకి యింటికి తీసికెళ్ళి బలవంతంగా మత్తులో ముంచి, తను వెళ్ళి సుధని తీసుకొచ్చి చంద్రం పరిస్థితి చూపించుతాడు. కాని సుధ, మధు ఆడిన నాటకం తెలిసి అతన్ని మందలిస్తుంది. చంద్రానికి అతని లక్ష్యం గుర్తుచేస్తుంది. పరిస్థి

తులు చక్కబడేవరకూ ఇద్దరూ కలసి నర్సింగ్‌హోమ్ పెట్టాలనుకుంటారు.

నర్సింగ్‌హోమ్‌కు 'శాంతి' పేరు పెట్టాలనుకున్నాడు. అన్నయ్య చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిపించాలనే ఆశతో సూర్యాన్ని అడగటానికి చంద్రం వచ్చాడు. సూర్యం నిరాకరించాడు. మరెప్పుడూ తనతో మాట్లాడవద్దనీ - తన గుమ్మం తొక్కవద్దనీ కసిరి పంపించాడు.

చిన్నాన్న మీద ప్రేమాభిమానాలతో శాంతి తండ్రికి తెలియకుండా నర్సింగ్‌హోమ్ ప్రారంభోత్సవానికి వెళ్ళింది. శాంతి రిబ్బన్ కట్ చెయ్యడంతో "శాంతి నర్సింగ్‌హోమ్" ప్రారంభోత్సవం జరిగింది.

ఇంటికి వచ్చిన శాంతిని సూర్యం చూశాడు. ఆగ్రహావేశంతో శాంతిని ఒళ్ళెరగకుండా కొట్టాడు. ప్రమాదాన్ని గుర్తించిన సూర్యం ఆదుర్దాగా డాక్టర్‌కోసం పరిగెత్తాడు. ఈ విషయం తెలిసి చంద్రం వచ్చేసరికి సూర్యం గుమ్మంలోనే అడ్డుకున్నాడు - శాంతికి వైద్యం చెయ్యడానికి వీల్లేదని. వేరే పెద్దడాక్టర్ వస్తాడు, తన కూతుర్ని చూస్తాడు అని చెప్పాడు.

"కోపతాపాలకూ, పంతాలకూ - పట్టింపులకూ, పోతే శాంతి ప్రాణానికే ముప్పని" చంద్రం ఎంత ప్రాధేయపడినా సూర్యం వినిపించుకోలేదు. మరొక డాక్టరు వచ్చేలోగానే సమయం మించిపోయి శాంతి కన్ను మూసింది. చంద్రం పిచ్చివాడై పోయాడు.

పంచప్రాణాలూ ఆ పిల్లమీదే పెట్టుకుని, తన సర్వస్వాన్ని తమ్ముడి భవిష్యత్తుకోసం త్యాగంచేసిన సూర్యం గతేమిటి?

శాంతికి తన మమతానుబంధాలను పంచియిచ్చి, పిచ్చివాడైన చంద్రం తిరిగి మామూలు మనిషి అవుతాడా?

చంద్రాన్నే నమ్ముకున్న సుధ ఏమౌతుంది?

పెళ్ళి తప్పిపోయిన కమల ఏం చేస్తుంది?

విడిపోయిన అన్నదమ్ములు తిరిగి ఏకమవుతారా?

ఈ ప్రశ్నలకు సమాధానాలు

వెండితెరపై చూసి ఆనందించండి !!!

పాటలు

పాట 1 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : సుశీల - ఘంటసాల

సుధ : అక్కడ కాదు యిక్కడ
అసలు సవాలే యిక్కడ
ఓ అబ్బాయ్.... బుల్లెబ్బాయ్....
నీ సత్తాచూస్తుందీ అమ్మాయ్....

సుధ : కవ్వించే కండలుంటే మగవాడూ
వలపించే గుండెవుంటే చెలికాడూ
సరదాగా కన్నెపిల్ల రమ్మంటే
సై అంటూ వస్తేనే సరిజోడు ॥అక్కడకాదు॥

చంద్రం : పరుగెత్తె పరువంలోని సరదాలూ
పగ్గాలు వేసినపుడే అందాలూ
చురుకైన చిన్నవాడు చెయిపట్టి
మురిపించి ముద్దిస్తే గగ్గోలూ-
ఓ అమ్మాయ్.... ఓ బుల్లెమ్మాయ్....
నీ సత్తాచూస్తాడీ అబ్బాయ్....
అక్కడ కాదు యిక్కడ....

సుధ : పువ్వైనా విరబూస్తేనే వాసనా
వెన్నెలైన పున్నమి వేళే చల్లనా
ఏదైన అదునులోనే తియ్యనా
ఇది నీకు నేనుగా నేర్పనా

చంద్రం : పిడికిలిలో వున్న తాయం తియ్యన
తెరిచేస్తే ఏ కాని చప్పన
ఈ పాఠం నేనే యిప్పుడు చెప్పనా
జీవితమే నేర్పుతుందని ఆగనా ॥అక్కడకాదు॥

పాట 2 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : సుశీల, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం

చిన్నారి పాపలా
పొన్నారి తోటలో
పూచిందొక మృదు గులాబీ
విరబూచిందొక ఎర్రగులాబీ
పొద్దున్నే షికారుకు పోయాడా తోటకు
గులాబీ మామయ్యా నెహ్రూజీ
ఎర్రగులాబీ మామయ్యా నెహ్రూజీ
చిట్టి గులాబీ చిన్న గులాబీ
ఎర్రదనం అంటేనే చక్కదనం
ఎప్పటికి వాడిపోని కుర్రదనం

అందుకే నువ్వు నాకు కావాలి దినం దిన
చిట్టి మామయ్యా - చిన్న మామయ్యా
పసిపాప మనసుగల మంచి మామయ్యా
ప్రతిరోజూ పూస్తాను - నీ కోసం చూస్తాను
వస్తావా....
నీ చల్లనీ గుండెలో ఉండ నిస్తావా
చిట్టి మామయ్యా - చిన్ని మామయ్యా
చిట్టి గులాబీ - చిన్న గులాబీ
మలగి పోయిందొక రత్నదీపము
మట్టిలో -
కలిసి పోయింది
భారత రత్నము
అలుము కొన్నది అంధకారము
అలమటించినది గులాబి హృదయము
ఆ హృదయంలో లేదిక పన్నీరు
కుమిలి కుమిలి కురిసిందయ్యో కన్నీరు
మామయ్యా -

మామయ్యా –
కూడదు కూడదు నాకై యిలా
కుమిలి కృంగి పోకూడదూ
విడువకూడదూ కన్నీరు
మరువ కూడదు కర్తవ్యం
వాడిపోదు ఈ ఎర్రగులాబీ
ఆరిపోదు ఈ విప్లవ జ్యోతి
విప్లవ జ్యోతి
శాంతి.... శాంతి.... శాంతి....

పాట 3 రచన : అప్పలాచార్య
పాడినవారు : వసంత, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యాం

వరం : హే సుందరాకార! హే బృందసంచార!
ఏ బండి కొచ్చావుర!
నేను నామేను యిస్తాను, నీతోటి వస్తాను,
చస్తాను నీ కోసమే

సరిగమ పదనిస సంతోషమై పోయెరా
అందగాడ నిన్ను చూడ వయసు విరిసి
మనసు మురిసి
సరిగమ పదనిస సంతోషమైపోయెరా

వరం : నీ సొద విన్నాను – పించము కొన్నాను
రిక్షాలో వచ్చాను – దరిశన మిచ్చాను

వరం : కలలో కనిపించి పులకలు పెంచావురా!
ఇంకపైన తాళజాల, జాలిబూని ఏలుకోర–

వరం : ఇది యమునా నది–వనకై గదిలో పడుతున్నదీ!
గోపికనై నేను – జలకములాడేను.

వరం : ఇసుక తిన్నెలివిగో
పొన్న మాను ఇదిగో
నే చిలిపి గోపబాలుడనై దాగి చీర దోచుకుని
పోయెదనిపుడే

పాట 4 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : సుశీల

దండాలు దండాలంకి గురువుగారూ మీకు
దక్షిణ ఇవ్వవచ్చె శిష్యురాలు
అడగండి సారు తడబడకండి మీరు
అడిగిందే ఇస్తానండి ఎల కంగారు

1.చరణం: అయ్యో నాడిచూస్తే లేచిలా గెంతుతున్నాదీ
అయ్యయ్యో చమటతో ఒళ్ళంతా చల్లబడ్డాదీ
వెచ్చని మందు నా దగ్గరున్నదీ
ఇస్తాను పుచ్చుకోండి తెంపు వస్తుందీ
తెరిచారు కన్నెమనసు పుస్తకాన్ని
మౌనంగా నేర్పారు తీయని పాఠాన్ని
మీరేమి నేర్పారో - నే నెంత నేర్చానో
ప్రాక్టీసు చేసి చూద్దాం మాష్టారు
అబ్బో ఆశలేవో కళ్ళలో ఉరుకుతున్నవి
అయ్యయ్యో అదురుగుండె అడ్డుపడి ఆపుతున్నది
చక్కని మందు మీ పక్కనున్నదీ
కౌగిట్లో ఉక్కిరి బిక్కిరి కమ్మన్నదీ

పాట 5 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : ఎల్.ఆర్. ఈశ్వరి

పల్లవి॥ అలవాటు లేదని మడి గట్టుకోకు
అందాన్ని కాదని చెడగొట్టుకోకు
తొలిసారి వదిలేస్తె పొరబాటు-అదే
పదిసార్లు రుచి చూస్తే అలవాటు
సొగసంత ఎగబోసు కొచ్చాను నేను
వయసంత నిలవేసుకున్నావు నీవు
గుటకలు వేస్తూంది నీ పిరికి మనసు! నీ
గుట్టంత ఈ గడుసు పిల్లకే తెలుసు ॥అలవాటు॥

చిగురాకు పెదవుల్లా చిమ్మింది ఎరుపు
వగలాడి కళ్ళల్లో మెరిసింది మెరుపు
వదున్నైన పరువాన పండించు వలపు
వదులుకున్నావంటె వయసుకే చెరుపు
అనుభవం లేదంటె నీ తప్పుకాదు
ఆశలే లేవంటే నే నొప్పుకోను
తెగబడి నీ జెదురు తీర్చుకో నువ్వు
తెల్లార్లు నీ నిదుర నాపుతా నేను!

పాట 6

రచన : ఆచార్య ఆత్రేయ
పాడినవారు : సుశీల

చిన్నారి పాపలా పొన్నారి తోటలో
పూచిందొక ముద్దు గులాబీ
విరబూచిందొక ఎఱ్ఱ గులాబీ
చిట్టి గులాబీ చిన్ని గులాబీ
ఎఱ్ఱదనం అంటేనే చక్కదనం
ఎప్పటికీ వాడిపోని మంచితనం
అందుకే నువ్వు నాకు కావాలి దినం దినం
ప్రతిరోజూ పూస్తాను నీ కోసం చూస్తాను వస్తావా
నీ చల్లని గుండెలో ఉండనిస్తావా
చిట్టి గులాబీ చిన్ని గులాబీ
చిట్టి గులాబీ చిన్ని గులాబీ
చిట్టి గులాబీ చిన్ని గులాబీ
చిన్నారి పాపల పొన్నారి తోటలో
పూచిందొక ముద్దు గులాబీ

కాంతి ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ-2.

సాంకేతిక నిపుణులు

మాటలు	ఆచార్యఆత్రేయ
పాటలు	ఆచార్యఆత్రేయ, అప్పలాచార్య
సంగీతం	పెండ్యాల
కెమెరా	ఎమ్.కె. రాజు
కూర్పు	బి. గోపాల్‌రావు
కళ	రాజేంద్రకుమార్ B.A.
నృత్యములు	చిన్నిసంపత్, పసుమర్తి వేణుగోపాల్, సలీమ్
దుస్తులు	బి. నారాయణరావు, నాగరాజు
మేకప్	పీతాంబరం, సురేష్‌బాబు, శ్రీనివాస్, నారాయణ, అప్పారావు, కోటేశ్వరరావు, రామకృష్ణ, గోవిందరావు
స్టిల్	శ్యామ్‌కుమార్

పబ్లిసిటి	ఈశ్వర్
ప్రెస్ పబ్లిసిటి	నవరంగ్
రికార్డింగ్ & రీరికార్డింగ్	ఎ.ఆర్. స్వామినాధన్
స్టూడియో	ఎ.వి.ఎమ్., విజయా
ఆఫీస్ మేనేజర్	బి. సత్యనారాయణ
ప్రొడక్షన్ మేనేజర్	కె. విశ్వనాధం
అసిస్టెంటు డైరెక్టర్స్	కోటారెడ్డి, శంభుప్రసాద్
అసోసియేటి డైరెక్టర్	కె. రాఘవేంద్రరావు

నిర్మాత	స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
సూరవరపు భాస్కరరావు	కె.ఎస్. ప్రకాశరావు

సమర్పణ

వై. కన్నయ్య

